

# ఉరి

మల్లాది వెంకటకృష్ణమూర్తి

“ఐయామ్ వెరీసారీ మిష్టర్ భావన్నా ాయణ. కావి మీకీ విషయం రూల్స్ పకారం చెప్పాలి.”

నేలమీద కూర్చుని బీడీ ి పతున్న భావన్నారాయణ తల ఎత్తి జైల్ ాపరెం టెండెంట్ వంక చూసాడు.

“ఇవాల్టికి సరిగ్గా పదిరోజుల తర్వాత మీ మరణశిక్ష అమలు జరుగుతుంది.

భావన్నారాయణ పెదవులు విడి కకుండా నవ్వాడు. సుపరింటెండెంట్ ప్రక్క నిలబడి వున్న డాక్టర్ వంకచూసి. డాక్టర్ : శీలనగా చూస్తున్నాడు ఆ ఖైదీవంక.

ఆ వార్త వినగానే. మానసిక ం బల హీన మనస్కుడయితే, స్పృహ కప్పితే. వెంటనే స్పృహ తెప్పించేందుకు సిద్ధంగా వున్నాడు డాక్టర్.

భావన్నారాయణ చలనంలేని ాయిలా అలానే కూర్చున్నాడు. కొన్ని క్షణా తర్వాత నెమ్మదిగా లేచి నిలబడ్డాడు.

బీడీ క్రిందపడేసి కాలితో తొక్కి ఆర్పే సాడు.

“థాంక్స్ ఫర్ ది న్యూస్” అన్నాడు.

“ఐయామ్ సారీ.”

“దేనికి?”

సూపరింటెండెంట్ మాట్లాడ లేదు.

మళ్ళీ నవ్వాడు భావన్నారాయణ.

“పదిరోజుల దాకా ఆగాలా? ఇంకా త్వరగా.... రేపు అమలు జరపచ్చుగా?”

“ఉహు రూల్స్ ప్రకారం పదిరోజుల ముందే తెలియచేయాలి మీకు.”

కాసేపాగి మళ్ళీ అన్నాడు.

“మీరు బీడీలు తాగాల్సిన అవసరంలేదు. ప్రభుత్వం ఖర్చుతో సిగరెట్లు అందచేయ బడతాయి మీకు.”

“థాంక్స్ తప్పకుండా యివ్వండి.”

“మీకు ఆహారవిషయంలో కూడా యిదివ రకటి నియమాలు లేవు.”

“థాంక్స్ ఎగెయిన్. మీ రూల్స్ ప్రకారం ఏమేం ఇవ్వచ్చో అవన్నీ ఇవ్వండి.”

“మీకు రామాయణం కానీ, భగవద్గీత కానీ చదవాలని వుంటే చెప్పండి. ఈ పది రోజులూ చదువుకో వచ్చు.”

“భగవద్గీత మంచిది.”


డాక్టర్ సలహా యిచ్చాడు.

“ఈ పదిరోజులూ నేను మీకు అల్లుడినా?” నవ్వాడు భావన్నారాయణ. “అలాగే ఇవ్వండి చదువుతాను.”

డాక్టర్, సూపరెంటెండెంట్ బయటకు వచ్చారు. నడుస్తూ అన్నాడు డాక్టర్

“తన మరణవార్తని చాలా ధైర్యంగా రిసీవ్ చేసుకున్నాడు.”

“అవును నిజానికి అతనికి బ్రతకడానికి ఏ మాత్రం ఇష్టంలేదు. ఎంత త్వరగా చద్దామా అని ఎదురుచూస్తున్నాడు.”




"గమ్మత్తయిన వ్యక్తి. ఏం నేరం చేసాడు?"

"ఒక విధంగా నేరస్థుడు కాదనే చెప్పాలి. స్టేట్ గవర్నమెంట్‌లో పని చేస్తూండేవాడు ఇంజనీర్‌గా. మంచి వ్యక్తి. కాని త్రాగుడు అలవాటయింది. రోజూ విపరీతంగా త్రాగేవాడు."

ఇద్దరూ సూపరెంటెండెంట్ గదికి చేరుకున్నారు.

"ఒక రోజు బాగా త్రాగాడు. ఏమయిందో తెలియదు. బార్‌నుంచి ఇంటికి వెళుతూ దారిలో ఎదురుపడ్డ ఇద్దరిని గొంతునులిమి చంపేసాడా మైకంలో."

"మై గుడ్‌నెస్. పాత శతృత్వమా?"

"కాదు. ఆ ఇద్దరిని అంతకుముందెన్నడూ చూడనయినా చూడ లేదట."

"అంత మైకంలో వున్న వ్యక్తి ఇద్దరిని ఎలా చంప గలిగాడు? వాళ్ళు తప్పించుకోలేక పోయారా?"

"వాళ్ళిద్దరూ చిన్నపిల్లలు. అయిదేళ్ళు; ఎనిమిదేళ్ళ వయసుగల చిన్న పిల్లలు పాపం."

డాక్టర్ మౌనంగా వుండిపోయాడు.

"మూడేళ్ళ క్రితం జరిగిందీ సంఘటన. దారిన పోయేవాళ్ళు పట్టుకుని పోలీస్‌లకి అప్పగించారు. మత్తు వదిలాక తన నేరం అంగీకరించాడు. తర్వాత గుండె పగిలేలా ఏడ్చాడు పోలీస్ స్టేషన్‌లో తనుచేసిన ఘాతుకానికి. తనే స్వయంగా తననేరం అంగీకరిస్తూ వాఙ్మూలం వ్రాసిచ్చాడు."

"ఆ మత్తులో తనకి తెలియకుండా చేసాడా ఆ నేరాలు?"

"అవును....ఎందుకు వాళ్ళని చంపాడో తనకే అంతు బట్టలేదు. కోర్టులో విచారణ జరిగింది. మరణశిక్ష విధించారు."

"అపీల్ చేసుకున్నాడా?"

"జడ్జ్‌నే అర్థించాడు తనకి మరణశిక్ష విధించమనీ. తనుచేసిన పాపాన్ని భరించి జీవించే శక్తి తనలో లేదని. ఆ వేదనతో కుమిలి పోయాడు ఆర్నెలలబాటు."

"పశ్చాత్తాపాన్ని మించిన రంపపు కోత వుండదు."

"యావజ్జీవ కారాగారశిక్ష పడుతుందనుకున్నారు. కాని మరణశిక్ష పడింది. భావన్నారాయణ అందుకు ఏమాత్రం విచార పడలేదు. పైగా సంతోషించా డనుకుంటాను."

"చావుని అంత తేలికగా తీసుకోగలగడం కూడా ధైర్యమే."

రోజులు గడుస్తున్నాయి. భావన్నారాయణ రామాయణాన్ని, భగవద్గీతను చదువుతూ కాలం వెళ్ళ బుచ్చుతున్నాడు. అందరితో ఇది వరలా మాట్లాడటం లేదు. సిగరెట్ మీద సిగరెట్ తాగుతూ, తన కివ్వబడ్డ పుస్తకాలు చదువుతూ గడుపుతున్నాడు.

అప్పుడప్పుడు పుస్తకం మూసి కళ్ళు మూసుకుంటాడు. దేముణ్ని ప్రార్థిస్తున్నాడో, ఆలోచిస్తున్నాడో సెల్ బయట కాపలావున్న పోలీస్‌కి అంతుబట్టదు.

భావన్నారాయణని వురి తీస్తున్నారన్న సంగతి క్రమంగా ఇతర ఖైదీలకి తెలిసిపోయింది. అనుమతి లభించినప్పుడల్లా వాళ్ళు వచ్చి భావన్నారాయణతో కాసేపు మాట్లాడి వెళ్తున్నారు.

భావన్నారాయణ ఇదివరలా మాట్లాడటం లేదు. వాళ్ళ కళ్ళలోకి చూస్తూ వాళ్ళు మాట్లాడేది వింటూండి పోతున్నాడు.

సూపరెంటెండెంట్ ఒకరోజు భావన్నారాయణ సెల్‌లోకి బరువు తూచే యంత్రాన్ని తీసుకువచ్చి బరువు చూసాడు.

"ఎందుకు?" అడిగాడు భావన్నారాయణ.

"ఉరి తీయడానికి ప్రత్యేకంగా తాడు అల్లించాము. మీ బరువుతో సమానమయిన బరువుగల ఓ బొమ్మని కర్రతో తయారుచేసి, దాంతో మీ బరువుకి ఆ తాడు ఆగుతుందో, ఆగదో పరీక్షిస్తాము. ఇది రివాజు."

నిర్లిప్తంగా నవ్వాడు భావన్నారాయణ.

"మీకు నొప్పి తెలియదు. మీ కాళ్ళ కింద చెక్క తొలగగానే బలంగా వేలాడుతారు వురితాడుకి. మీ బలానికి మీ మెడదగ్గర వుండే కొన్ని ముఖ్యమయిన నరాలు తెగిపోయేలా అమరుస్తారు ఆ తాడుని. దాంతో మీకు స్పృహ తప్పిపోతుంది. బాధ తెలియకుండా మరణిస్తారు."

"గుడ్ ఐడియా," నవ్వాడు.

సూపరెంటెండెంట్ కూడా నవ్వి అన్నాడు

"నాది చాలా బాధాకరమయిన ఉద్యోగం. ఎల్లుండి ఉదయం వురి తీస్తాము. ఆ రాత్రి నిద్ర పట్టదింక. ఓ వారం దాకా మనసుబాధగా వుంటుంది. సరిగ్గా తిండికూడా సయించదు."

భావన్నారాయణ నవ్వలేదు. మాట్లాడలేదు.

మర్నాడు వచ్చింది.

ఆరోజు మాత్రమే భావన్నారాయణ బ్రతికి వుండేది. మర్నాడు వుదయం వురితీస్తారు. గంటలు గడుస్తున్న కొద్దీ భావన్నారాయణ మనసులో లెక్క పెట్టుక్కుంటున్నాడు.

"ఇంక ఇరవై గంటలు....ఇంక పద్దెనిమిది గంటలే....ఇంక పదహారు గంటల ఇరవై నిమిషాలే!"

భావన్నారాయణ తనకోసం తెచ్చిన ప్రత్యేక మయిన భోజనం తినలేదు. కొద్దిగా తిని వదిలేసాడు మిగతాది.

ఒక విధమయిన రెస్ట్‌లెస్‌నెస్, అసంతృప్తి, చికాకు చోటుచేసుకున్నాయి భావన్నారాయణలో. భగవద్గీత, రామాయణం చదువుదామనుకున్నా మనసు లగ్నం కాలేదు వాటిలో.

నేలమీద గోడకి ఆనుకుని కళ్ళు మూసుకొని కూర్చుని దూరంనుంచి వినబడే ప్రతీ శబ్దం ఎంతో జాగ్రత్తగా, ఆసక్తిగా విన

సాగాడు. బూట్ల చప్పుడు, కాలం తెల్పు ి మ్రోగేగంట .... అన్నీ ఎంతో కొత్తగా మ్యూజికల్‌గా వినబడసాగాయి.

కళ్ళు తెరచి చూస్తే జైలు గోడలు, ..., కటకటాలు, నీళ్ళకూజా.... ప్రతీది కొత్తగా అద్భుతంగా కనపడసాగాయి.

రెండు సంవత్సరాల క్రితం తను ... జడ్జ్ కంఠం మళ్ళీ అనేకసార్లు చెవ... గింగురుమనసాగింది.

"....ఎండ్ ది కల్‌ప్రిట్ హేజ్ ...బి హేంగ్డ్ అన్‌టిల్ డెత్."

క్రమంగా చీకటి పడింది.

ఆ రాత్రి భావన్నారాయణకి నిద్ర ...ట్ట లేదు చాలాసేపు. పక్కలో అటూ, ఇటూ పొర్లుతూండి పోయాడు నిద్రకోసం ప్రయత్నిస్తూ.

తను చంపిన ఆ చిన్నపిల్లలిద్దరు గు...కు వచ్చారు. ఇదివరలా ఒళ్ళు గగుర్పా...చ లేదు. 'తనెలా ఆ అమాయకుల్ని ...ప గలిగాడు?' అని పించలేదు. వాళ్ళమీద ...లి కలగలేదు. తనెందుకు అంత తప్ప...గి వుండాలి? అనిపించలేదు.

'తాగాక తను ఆటోలో బయల్దేరి ...డా ల్సింది ఇంటికి' అనిపించింది.

'నడిచి వెళ్ళినా దారిలో వాళ్ళు ఎ...రు పడకుండా వుండాల్సింది' అనిపించింది

'అసలా సమయంలో, రాత్రి వాళ్ళె...కు బయటికి రావాలి' అనిపించింది.

ఎప్పుడు నిద్రపట్టిందో తెలియదు.

హఠాత్తుగా వులిక్కిపడిలేచాడు తెల్లవారు ఝామున మూడుగంటలకి. వెంటనే లేచి నిల్చున్నాడు. ఒళ్ళంతా చెమట పట్టిం...ది. దేహమంతా ఒణుకుతోంది.

భీతి.

ఓసారి కుడిచేత్తో మెడ తడుముకున్నాడు.

కల. కలే!

కలలోనే ఎంత బాధాకరంగా అని పించింది!

ఉరిత్రాడు బిగించటంలో పొర...టు జరిగి తనకి వెంటనే స్పృహ తప్పకపో...తే!

ఎంతసేపు?

ఎంతసేపు తను గిలగిల త...కో వాలి వురికంబం మీద?

మళ్ళీ పడుకున్నాడు మంచి నీళ్ళు తాగి.

ఆకలివేస్తోంది.

ఇక నిద్ర పట్టలేదు భావన్నారాయణ...

క్రమంగా వెలుతురు రావటం ...నిం చాడు. సూర్యోదయ మవుతోంది.

ఇంక రెండు, మూడు గంటలే తను బ్రతికేది. నాలుగ్గంటల తర్వాత తను మర ణించాడన్న వార్త తాలూకు రిపోర్ట్‌మీద సంతకాలు అయిపోతాయి.

మనిషి మరణించాక ఏమవుతాడు? శరీరం తగలబడి పోతుంది.

ఆత్మ?

అసలు ఆత్మ అంటూ ఒకటుందా?

తను మళ్ళీ జన్మిస్తాడా ఎక్కడయినా?

సృష్టి మొదట్లో యింతమంది మనుషులు లేరు. మరి ఇన్ని ఆత్మలు ఎక్కడనుంచి వచ్చాయి ఇప్పుడు?

తను ఆరోజు ఒళ్ళు తెలియకుండా తాగి అసలా పిల్లల్ని చంపకుండా వుండివుంటే?

నవ్వుకున్నాడు తన ఆలోచనలకి.

సూర్యుడు ఉదయిస్తున్నాడు. ఆ గుర్తుగా క్రమంగా వెలుగు ఎక్కువవుతోంది.

భావన్నారాయణకి కళ్ళముందు వురిత్రాడు కనబడుతోంది.

తనకి బట్టలు మారుస్తారు. మొహం మీద ముసుగు తొడుగుతారు. మెజిస్ట్రేట్ స్టేట్ మెంట్‌ని చదువుతాడు. ఆఖరి కోరిక ఏమి టని అడుగుతారు.

అప్పుడు....

అప్పుడు సీనియర్ అధికారి లీవర్ లాగు తాడు. తన కాళ్ళ కింద చెక్క అడ్డు తొలగు తుంది. తను గిలగిల లాడుతాడు.

తన కళేబరం మిగులుతుంది.

పది నిముషాలసేపు వాచీవంక చూసు కుంటాడు డాక్టర్. తర్వాత తన శరీరాన్ని పరీక్షించి, తను మరణించాడన్న సంగతి రూఢి చేసుకుని డెత్ సర్టిఫికేట్ మీద సంతకం పెడతాడు. సాక్షులు, జైల్ సూప రెంటెండెంట్ సంతకాలు పెడతారు.

తన శరీరానికి అంత్యక్రియలు జరిగి పోతాయి.

భావన్నారాయణ అనే జీవిగురించి అంతా మర్చిపోతారు.

* * *

జైల్ సూపరెంటెండెంట్ ఉదయం అయిదిన్నర కల్లా జైలుకి వచ్చాడు. డాక్టర్, మెజిస్ట్రేట్, సాక్షులుకూడా సిద్ధంగా వున్నారు.

భావన్నారాయణ సెల్‌వైపు నడిచారు. ముందు నడుస్తున్న పోలీస్ జవాను చేతిలో తాళం చెవుల గుత్తివుంది. రాతి నేలమీద వాళ్ళ బూట్ల శబ్దం టకటక చప్పుడవుతోంది.

సెల్ తలుపు తాళం తీసి తలుపు తెరి చాడు పోలీస్ జవాన్.

లోపలకి అడుగుపెట్టారు ముందు జైల్ సూపరెంటెండెంట్ వెనకాల డాక్టర్.

"కంగ్రాచులేషన్స్ మిష్టర్ భావన్నారాయణ మీకు శుభవార్త తెచ్చాను." అన్నాడు సూపరెంటెండెంట్ ఆనందంగా నవ్వుతూ.

భావన్నారాయణ మాట్లాడలేదు.

భావన్నారాయణ కూర్చున్న పద్ధతి ని చూసి, అనుమానం కలిగి, డాక్టర్ చటు క్కున అతని దగ్గరకి వెళ్ళి వంగిచూసి. కుదిపాడు.

వెంటనే నేలమీదకి జారిపోయాడు భావన్నారాయణ.

"ఏమయింది?" అడిగాడు సూపరెంటెం డెంట్ అదుర్దాగా.

దాదాపు అయిదు నిముషాలు పరీక్షించి చెప్పాడు డాక్టర్ గాఢంగా నిట్టూరుస్తూ

"గుండె ఆగిపోయింది."

జైల్ సూపరెంటెండెంట్ మొహం పాలిపోయింది వెంటనే.

"ఆర్ యూ ష్యూర్?" అడిగాడు.

"ష్యూర్. హి ఈజ్ నో మోర్. భయంతో, బహుశ తను మరణించ బోతున్నాడనే భయంతో టెన్షన్ ఏర్పడి, అదిపెరిగి గుండె ఆగిపోయింది. కేవలం భయమే యితని హార్ట్ ఎటాక్‌కి కారణం."

జైల్ సూపరెంటెండెంట్ చేతిలోని టెలి గ్రాం చూస్తూ అన్నాడు జాలిగా.

"రాత్రి టెలిగ్రాం ఢిల్లీ నుంచి పన్నెండిం టికి వచ్చింది. వెంటనే వచ్చి చెప్పివుండా ల్సింది నేను. ఎలాగూ బ్రతుకు మీద ఆశ లేని మనిషికదా అని చెప్పలేదు వెంటనే. ప్రెసిడెంట్ యితని వురిశిక్షని రద్దుచేసారు."

"పాపం భయపడ్డాడు ఆఖరి నిముషంలో"

భావన్నారాయణ మొహం పరిశీలించి చెప్పాడు డాక్టర్.

